**0102**

**B**

Total No. of Questions - **16**

Total No. of Printed Pages - **4**

**Regd. No.** | | | | | | | | | | |

## Part - II

## TELUGU, Paper - I

## (Second Language)

***Time : 3 hours*** ***Max. Marks : 100***

గమనిక : ప్రశ్నపత్రము ప్రకారము సమాధానములు వరుసక్రమంలో రాయాలి.

I. ఈ క్రింది పద్యాలలో **ఒకదానిని** పాదభంగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. 1 × 6 = 6

a) వదలక బుద్ధి నంతరరివర్గము .............................. నిర్జితాత్ములన్.

b) పరధనముల్ హరించి .............................. దాశరథీ! కరుణాపయోనిధీ.

II. ఈ క్రింది ప్రశ్నలలో **ఒకదానికి** 20 పంక్తులలో సమాధానము రాయండి. 1 × 6 = 6

a) అత్తవారింటికి పంపించేముందు తల్లి దేవయానికి చెప్పిన సుద్దులు వివరించండి.

b) జలవ్యవస్థ ధ్వంసమైతే జరిగే పర్యవసానాలు ఎలావుంటాయి?

III. ఈ క్రింది ప్రశ్నలలో **ఒకదానికి** 20 పంక్తులలో సమాధానము రాయండి. 1 × 6 = 6

a) జీవిత చరిత్రల ఆవశ్యకతను తెలుపండి.

b) జానపద సాహిత్యంలో వావివరుసలను తెలిపే హాస్య గేయాలను వివరించండి.

IV. ఈ క్రింది ప్రశ్నలలో **రెండింటికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. 2 × 4 = 8

a) దాశరథి రంగాచార్య సాహిత్యజీవితాన్ని పరిచయం చేయండి.

b) పంగయ్య దొరలోని మార్పుకు కారణం వివరించండి.

c) నారాయణ పాత్రను రచయిత ఏవిధంగా చిత్రీకరించాడు?

d) మోటు మనిషి కథ ద్వార రచయిత అందించిన సందేశాన్ని వివరించండి.

www.sakshieducation.com

**V.** ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

a) మాయన్నల సురభులాన! మంజులవాణీ!

b) మల్లిక యుందోడు రాఁగ మది నడతేలా?

c) శిల్పి శాశ్వత మాతని సృష్టిస్తే

d) నదుల గుండెల్ని తలపుదాం రండి.

www.sakshieducation.com

**VI.** ఈ క్రింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **2 × 3 = 6**

a) ప్రభుత్వానికి మేలుచేసే ఉద్యోగుల విషయంలో రాజు ఏవిధంగా వ్యవహారించాలో వివరించండి.

b) యశోద గోపికలకు ఇచ్చిన సమాధానం ఏమిటి?

c) కవి ఏ అంశాల ప్రేరణతో జలగీతం రాశాడు?

d) రామప్ప పాఠం రాసిన సందర్భం ఏమిటి?

**VII.** ఈ క్రింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **2 × 3 = 6**

a) భగత్‌సింగ్ తన తండ్రికి రాసిన లేఖలో ఏముంది.

b) మహిళల పై సుమిత్రాదేవి అభిప్రాయాన్ని రాయండి.

c) వైద్యవిద్యను ఒద్దిరాజు సోదరులు ఏవిధంగా నేర్చుకున్నారు.

d) మానవుని అనుభూతుల్లో నవ్వు ఎట్లాంటిది?

**VIII.** ఈ క్రింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. (పాఠ్యాంశకవులు/రచయితలు) **2 × 3 = 6**

a) డా॥యన్. గోపి రచనలు పేర్కొనండి.

b) ఇల్లిందల సరస్వతి దేవిని గూర్చి రాయండి.

c) సురవరం ప్రతాపరెడ్డి జీవన రేఖల్ని విపులీకరించండి.

d) పి. వి. నరసింహారావు ప్రత్యేకత ఏమిటి?

**IX.** ఈ క్రింది వానిలో ఐదింటికి ఏకపద/వాక్య సమాధానం రాయండి. (పద్యభాగం) **5 × 1 = 5**

a) భాగవతంలోని స్కందము లెన్ని?

b) రాజ పురోహితుడు ఎలా ఉండాలి.

c) 'రక్కసి యొజ్జ' ఎవరు?

d) కంచెర్ల గోపన్న మేనమామ లెవరు?

e) 'పేరిణి' నృత్యం ప్రాధాన్యం ఏమిటి?

www.sakshieducation.com

f) చెరువులను కవి దేనితో పోల్చాడు?

g) నన్నయ రచనలను తెలపండి.

www.sakshieducation.com

h) విశ్వరూప సందర్శనం భాగవతంలోని ఏ స్కంధం లోనిది.

**X.** ఈ క్రింది వానిలో **ఐదింటికి** ఏకపద/వాక్య సమాధానం రాయండి. (గద్యభాగం) 5 × 1 = 5

a) గోలకొండ కవుల సంచికలోని కవులెందరు?

b) 'స్వర్ణ కమలాలు' కథా సంపుటికి లభించిన పురస్కారాలు ఏవి?

c) 'మియాకీ దర్గా' ప్రత్యేకత ఏమిటి?

d) ఒద్దిరాజు సోదరులు అభ్యసించిన సంస్కృత గ్రంథాలు ఏవి?

e) 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని నినదించిన కవి ఎవరు?

f) లాక్షణికులు హాస్యం ఎన్నిరకాలని చెప్పారు?

g) ఖవ్వాలి సంగీతం ప్రత్యేకత ఏమిటి?

h) సుమిత్రాదేవి బాపూజీ సేవసదనాన్ని ఏ సంవత్సరంలో స్థాపించారు?

**XI.** ఈ క్రింది వానిలో **ఒకదానికి** సమాధానం రాయండి. 1 × 5 = 5

a) విహార యాత్రకు అనుమతిని కోరుతూ మీ తల్లిదండ్రులకు లేఖ రాయండి.

b) మీ అక్కయ్య పెళ్ళిని పురస్కరించుకొని అనుమతిని కోరుతూ కళాశాల ప్రధానాచార్యుల వారికి లేఖ రాయండి.

**XII.** ఈ క్రింది పదాలలో **నాల్గింటిని** విడదీసి, సంధి పేరు సూత్రం రాయండి. 4 × 3 = 12

a) ఉన్నతాసనంబు

b) పరమేశ్వరుడు

c) రసైక

d) రామయ్య

e) ఏమిసేయుంచునో

f) వేటొకడు

www.sakshieducation.com

g) నిన్నిచ్చిన

h) స్వాగతింప

**XIII.** ఈ క్రింది పదాలలో **నాల్గింటికి** విగ్రహవాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి. 4 × 2 = 8

a) యశోద పుత్రుడు

b) త్రిలోకములు

c) అమలిన ప్రేమ

d) శుకయోగి

e) భక్తియోగము

f) ఘోరభయము

g) పుట్టుబోగి

h) ధర్మార్థకామములు

XIV. ఈ క్రింది అంశాలలో ఒకదానిని గురించి వ్యాసం రాయండి. 1 × 5 = 5

a) పండుగలు – వాటి ప్రాశస్త్యము

b) యువతపై ప్రసార సాధనాల ప్రభావం

c) జాతీయ సమైక్యత

www.sakshieducation.com

XV. ఈ క్రింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోనికి అనువదించండి. 5 × 1 = 5

a) Never try to board a running bus.

b) Culture is mighty than civilization.

c) I do my thing and you do your thing.

d) Discover your power quotient.

e) Inspiration drives you forword.

XVI. ఈ క్రింది వ్యాసాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 × 1 = 5

కథా కావ్యానికంటె భిన్నమైంది చారిత్రక కావ్యం. ఇందులో ఊహాత్మకమైన పాత్రలు ఉండవు. అయితే కల్పితాలకు అవకాశం ఉంటుంది. ఆనాటి చరిత్రను తెలుసుకునేందుకు చారిత్రక కావ్యాలు కొంతవరకైనా తోడ్పాటు నందిస్తాయి. తమిళ సాహిత్యంలో 'కళింగపాట్టు పరిణి', హిందీలో 'పృథ్వీరాజ్ రాసో' తదితర కావ్యాలు ఇందుకు ఉదాహరణ. తెలుగులోను కొన్ని చారిత్రక కావ్యాలు వచ్చాయి. తెలుగులో 'వల్లభాభ్యుదయ' మనే కావ్యం ఈవరుసలో తొలిరచన అంటారు. కానీ, వివరాలు తెలియవు. పోశెట్టి లింగన 'నవచోళ చరిత్ర' మరో చారిత్రక రచన. కానీ, ఇది కన్నడ రచనకు తెలుగు అనువాదం. అయితే తొలి చారిత్రక కావ్యాలు కాకతీయులకు సంబంధించినవి కావడం విశేషం. 15వ శతాబ్దికి చెందినవాడని భావిస్తున్న ఏకామ్రనాథుడు, 16 వ శతాబ్దివాడైన కాసె సర్వప్పలు కాకతీయ చరిత్రను వివరించే కావ్యాలు రచించారు. ఏకామ్రనాథుని రచన 'ప్రతాపచరిత్ర' కాసె సర్వప్ప రచన 'శ్రీ సిద్దేశ్వర చరిత్రం' ముందే చెప్పినట్టు ఇటువంటి కావ్యాలలో కొన్ని చారిత్రక అంశాలు ఉండవచ్చు. కాని వీటినే చారిత్రక గ్రంథాలుగా భావించడానికి వీలు లేదు. ఈ పరిమితుల సంగతి ఎలా ఉన్నప్పటికీ తెలుగులో తొలి చారిత్రక కావ్యాల వస్తువు కాకతీయ రాజ వంశమే అనడంలో సందేహం అవసరం లేదు.

a) ఊహాత్మకమైన పాత్రలు ఏ కావ్యంలో కనిపించవు?

b) 'కళింగ పాట్టు పరిణి' ఏ భాషా సాహిత్యంలోని చారిత్రక కావ్యం?

c) తెలుగులో వెలువడిన తొలి చారిత్రక కావ్యమని దేనిని అంటారు.

d) తెలుగులో వెలువడిన తొలి చారిత్రక కావ్యాలు ఏ రాజవంశానికి సంబంధించినవి?

e) 'ప్రతాపచరిత్ర, సిద్దేశ్వరచరిత్ర' గ్రంథాలను ఎవరు రచించారు?